# బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్,ఏప్రిల్7, ప్రభాతవార్త:** అమరావతి రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామంలో నిర్వహించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరైన సందర్భంగా తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్వయంగా కార్యక్రమ ప్రాంగణాన్ని పరిశీలించి,భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కార్యక్రమం ప్రశాంతంగా,సాఫీగా జరిగేలా అన్ని విభాగాల పోలీస్ అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.కార్యక్రమ ప్రాంగణం వద్ద బహుళస్థాయి భద్రతా వలయం ఏర్పాటు చేయడం జరిగింది.ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేసి, వాహనాల రాకపోకలను సక్రమంగా మళ్లించారు. ముఖ్యమంత్రి రాకపోకల దృష్ట్యా రూట్ బందోబస్తు కట్టుదిట్టంగా అమలు చేయబడింది. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిఘా ఉంచేందుకు ప్రత్యేక చెకింగ్ బృందాలు పనిచేశాయి.సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించబడింది. ఎమర్జెన్సీ పరిస్థితుల దృష్ట్యా ఫైర్, మెడికల్,డిజాస్టర్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచారు.ఈ కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడం జరిగింది.

## ఆర్వీఆర్జెసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మానవీయ కోణంలో వినూత్న ఆవిష్కరణ

**గుంటూరు విద్య ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** సాంకేతికతను సమాజానికి ఉపయోగపడే దిశగా వినియోగిస్తూ తమ కళాశాల విద్యార్థులు రూపొందించిన వినూత్న ఆవిష్కరణ"ఆటోమేటిక్ కమోడ్ క్లీనింగ్ పరికరం" జాతీయ స్థాయిలో పలు ప్రతిష్ఠాత్మక అవార్డులను సొంతం చేసుకుని కళాశాలకు గర్వకారణంగా




నిలిచిందని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు. డేటా సైన్స్ విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కె. గణేష్, యెన్. సాయి కిరణ్, రాఘవ చౌదరి కలిసి రూపొందించిన ఈ పరికరం ఇటీవల చెన్నైలోని అన్నా యూనివర్సిటీ నిర్వహించిన "టెక్ విజన్ ఎక్స్పో–2026"లో బెస్ట్ సస్టైనబుల్ అవార్డు సాధించింది. అలాగే మహారాష్ట్రలో నిర్వహించిన ।నిగి రీరీ జూతిబిబీ నిశ్రీశివీ–26 జాతీయ స్థాయి వర్కింగ్ మోడల్ పోటీలలో కేటగిరీ–ఏలో ప్రథమ బహుమతి, ఐడియా పిచ్ బ్యాటింగ్ పోటీలో ఫస్ట్ ప్రైజ్, అలాగే ఆర్జేఈ నెస్ట్ రూపజ్యా నేషనల్ లెవెల్ పోటీలలో బయోమెడికల్ విభాగంలో ప్రథమ బహుమతిని గెలుచుకుంది. వివిధ జాతీయ స్థాయి పోటీల్లో మెరుగైన ప్రదర్శనతో మొత్తం రూ. 1,20,000 నగదు పురస్కారాలు అందుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల సిబ్బంది మంగళవారం అభినందించారు. విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు ఆవిష్కరణలపై దృష్టి సారించాలని, కళాశాల ఐ.టి.బి.ఐ ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా నిపుణుల మార్గదర్శకత్వంలో సాగుతున్న పరిశోధనలే ఈ విజయాలకు కారణమని కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, వృద్ధులు, దివ్యాంగులు మరియు శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తుల దైనందిన జీవితాన్ని సులభతరం చేయడానికి ఈ"ఆటోమేటిక్ కమోడ్ క్లీనింగ్ పరికరం ఒక వినూత్న పరిష్కారమని తెలిపారు. మల విసర్జన అనంతరం కేవలం ఒక బటన్ నొక్కగానే నీటి స్ప్రే ద్వారా శుభ్రపరిచే విధానం ఇందులో అమర్చారని, నీటి ఒత్తిడి నియంత్రణతో కూడిన హైజీనిక్ డిజైన్ ఈ పరికరానికి ప్రత్యేకతగా నిలుస్తుందని చెప్పారు. హోమ్ కేర్ మరియు ఆసుపత్రుల్లో అధికంగా ఉపయోగపడే ఈ పరికరానికి విస్తృతమైన డిమాండ్ ఉంటుందని, దీనికి పేటెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అండ్ ఆర్ డీ డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల ఐ.టి.బి.ఐ ప్రధాన పరిశోధకులు డా.ఎమ్.వి.పి. చంద్రశేఖర్ రావు, మెంటార్ డా.సజ్జా రాధికా, ఇంక్యుబేషన్ మేనేజర్ డా.శోభా, ఇంక్యుబేషన్ అసోసియేట్ డా.ముద్దు ఆలపర్తి తదితరులు కలరు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు వహించాలి

## జిల్లా ఉప వైద్య ఆరోగ్యాధికారిణి డాక్టర్ అన్నపూర్ణ



**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్7(ప్రభాతవార్త):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం,నందులపేట పట్టణ ఆరోగ్యకేంద్రంనందు ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానకి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో ఆశా డే అజెండా గురుంచి చర్చించడం జరిగినది.ముఖ్యంగా మాతృ సంరక్షణ మీద తీసుకోవలిసిన చర్యల గురుంచి మరియు ఈనెల 15,16 తేదీలలో జరిగే ఎన్ క్వాస్ విజయవంతం చేయటానికి తీసుకోవలిసిన చర్యలు గురించి చర్చించారు. వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రతలు మరియు ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవలసిన విధానం గురించి సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో వైద్యాధికారిణి డాక్టర్ సయ్యద్ ఆసియాజమీల్, సమాజఆరోగ్య అధికారి ఆళ్లగడ్డ వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, పట్టణ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమోళి, హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత, ఏఎన్ఎంలు చెన్ను చంద్రమ్మ, జాగర్లమూడి నాగేశ్వరమ్మ ,హరికృష్ణ, రాము,ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి : సాంబశివుడు

**తెనాలి టౌన్, ఏప్రిల్7,(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని స్వాగతిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను



గౌరవించడంలో వారికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాష్ట్రవిభజన చట్టంలోని అంశాలను పరిగణనలోకి తీసుకుని రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన కేంద్ర ప్రభుత్వం అదే విభజన అంశంలోని అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోక పోవటం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్ర విభజన నాటికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరులైన హైదరాబాద్ తెలంగాణకి కేటాయించటం వల్ల ఆంధ్రప్రదేశ్కు లబ్ధి చేకూరే విధంగా విభజన చట్టంలో కొన్ని అంశాలను చేర్చడం జరిగిందని వాటిల్లో ప్రధానంగా వైజాగ్ నుండి చెన్నై వరకు తీర ప్రాంత అభివృద్ధి మరియు విజయవాడ గుంటూరు తెనాలి ప్రాంతాలకు మెట్రో లైన్, అదేవిధంగా విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు లాంటి కీలక అంశాలను యూపీఏ ప్రభుత్వం విభజన చట్టంలో పొందుపరిచిందన్నారు. నేడు బిజెపి ప్రభుత్వానికి వంత పాడుతున్న తెలుగుదేశం పార్టీ గాని జనసేన పార్టీ గాని విభజన చట్టంలో మిగిలిన అంశాలను ప్రస్తావించకుండా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని డాక్టర్ చందు సాంబశివుడు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఆనాడు ప్రత్యేక హోదా ప్రకటించిందని కానీ నేటి మన రాష్ట్ర ప్రజా ప్రతినిధులు రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశాన్ని అడగలేకపోతున్నారని, దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తన ప్రభావం తగ్గిపోవటంతో రాష్ట్రానికి ప్రత్యేక హోదాగాని ఇతర విభజన చట్టంలోని అంశాలనుగాని పట్టించుకునే వారే లేరన్నారు.ఈసందర్భంగా మన రాష్ట్రానికి రాజధాని అమరావతి గా డిక్లేర్ అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ న్యాయవాది,తెనాలి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సోలా శంకర్ కి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శేఖర్ రావు,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరి యన్నంశెట్టి శివరామకృష్ణ ప్రసాద్,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుర్రపు ద్వారకా శ్రీనివాస్,పెనుగొండ శివకుమార్,పి.స్టీవెన్ బాబు, భీమా రమేష్,వై.శంకర్ రావు, యస్.సుబ్బారావు,కే.కోటేశ్వరరావు,పి.కార్తీక్ బాబు,బి.శ్రీను,ఎన్.మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ లెఫ్టినెంట్ అధికారిగా కిట్స్ అధ్యాపకుడు నవీన్ కూమార్

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వింజనంపాడు గ్రామం వద్దనున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోఈఈఈ విభాగానికి చెందిన అధ్యాపకులు మేకల నవీన్ కుమార్ ఎన్ సీ సీ అధికారిగా




ఆర్మీ లెఫ్టినెంట్ హోదాను సాధించారని కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..ఇటీవల మహారాష్ట్రలోని నాగ్పూర్లో ఉన్న ఆర్మీ ఆఫీసర్స్ శిక్షణ అకాడమీలో మూడు నెలలు నిర్వహించిన ట్రైనింగ్ లో మా కళాశాల అధ్యాపకుడు మేకల నవీన్ కుమార్ పాల్గొన్నారని చెప్పారు. ఈ శిక్షణలో ఫైరింగ్, వెపన్ హ్యాండ్లింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, డ్రిల్, శారీరక వ్యాయామం మరియు నాయకత్వ లక్షణాల అభివృద్ధి వంటి అంశాల్లో తమ ప్రతిభను చాటుకున్నట్లు తెలియజేశారు.ఈ హోదా ద్వారా కళాశాల విద్యార్థులను ఎన్సీసీ, ఆర్మీ వైపు ప్రోత్సహించేందుకు మంచి అవకాశం లభిస్తుందన్నారు. నవీన్ కుమార్ లెఫ్టినెంట్ హోదా పొందిన సందర్భంగా కళాశాల చైర్మన్ డా.కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డా.పి.బాబు, డైరెక్టర్ డా.కె.హరిబాబు మరియు ఈఈఈ విభాగాధిపతి డా.రాజేష్, తోటి అధ్యాయులు మేకల నవీన్ కూమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మేకల మరెన్నో పదవులు సాధించాలని ఆకాంక్షించారు.

## నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ గుంటూరు జిల్లా చైర్మన్గా ఎంపికైన లక్ష్మీనారాయణకు అభినందనలు

**పెదనందిపాడు ఏప్రిల్ 7(ప్రభాతవార్త)** ఆంధ్రప్రదేశ్ గ్రీన్ మిషన్ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ గుంటూరు జిల్లా ఛైర్మన్ గా పెదనందిపాడు మండలం వరగాని గ్రామ వాస్తవ్యులు ఆరుమళ్ళ లక్ష్మీనారాయణ తమ నియామక పత్రంతో హాయ్ ల్యాండ్ వేదికగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల వారి బంధువులు స్నేహితులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని, పంచ భూతాలను కాలుష్యాల భారి నుండి కాపాడుతూ, పర్యావరణ సమతుల్య తను కాపాడాలని నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్



జాతీయ వైస్ చైర్మన్ ఉదయం కుల్ శ్రేష్ఠ , రాష్ట్ర చైర్మన్ అంబటి నవ కుమార్ మరియు రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఏవి శ్రీలక్ష్మి తదితరులు తనచే ప్రమాణ స్వీకారం చేయించారని. వారు తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తన పదవీకాలంలో ఆ లక్ష్యసాధన కోసం పని చేస్తానని ఆరుమళ్ళ లక్ష్మీనారాయణ అన్నారు. తమ మీద నమ్మకంతో ఈ పదవికి నియమించిన జాతీయ చైర్మన్ శ్రీ రాహుల్ ద్వివేది, రాష్ట్ర చైర్మన్ శ్రీ అంబటి నవకుమార్ గార్లకు మిగిలిన జాతీయ మరియు రాష్ట్ర నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ సభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన పదవీకాలంలో జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు, శ్రేయోభిలాషులు, స్నేహితులు అందరి సహకారంతో తమ బాధ్యతలను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆరుమళ్ళ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## మంత్రి నాదెండ్ల ఆదేశాలతో దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత

**తెనాలి టౌన్, ఏప్రిల్7, (ప్రభాతవార్త):** తెనాలి శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు,రూరల్ మండలం గుడివాడ గ్రామానికి చెందిన దివ్యాంగురాలికి,దాతల సహకారంతో వీల్ చైర్ బహుకరించిన తెనాలి మండల తహసీల్దార్ కేవీ. గోపాలకృష్ణ.ఏప్రిల్ 1వ తేదీన గుడివాడ మరియు కోపల్లె గ్రామాలలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వికలాంగు రాలు శ్రీమతి నేనావత్ మంగా బాయి ఇంటి వద్ద రాంప్ లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందిని గమనించిన మంత్రి



నాదెండ్ల మనోహర్, దాతల సహకారంతో రాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల అమలులో భాగంగా, శి4 స్ఫూర్తితో గుడివాడ సర్పంచ్ యడ్లపాటి రాకేష్ సహకారంతో ఆమె ఇంటి వద్ద రాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనితో పాటు అదనంగా, రోటరీ క్లబ్ సభ్యుడు గుమ్మడి నారాయణ వీల్ చైర్ ను,రోటరీక్లబ్ తరుపున బహుకరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామిగా ఉండటం నాకు ఎంతో ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మానవతా దృక్పథం వల్ల లబ్ధిదారురాలి జీవితంలో గణనీయమైన మార్పు చోటు చేసుకుందన్నారు. అనంతరం దివ్యాంగురాలు నేనావత్ మంగాబాయి, మంత్రి మనోహర్ కి,తహసీల్దార్ గోపాలకృష్ణ కి, దాతలకి కృతజ్ఞతలు తెలిపింది.

## ఏపిలో నంది అవార్డుల కమిటీ చైర్మన్గా ఆంధ్రుడినే నియమించండి

### దర్శకుడు దిలీప్ రాజా డిమాండ్

**తెనాలి టౌన్ ఏప్రిల్7(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ లో నంది అవార్డుల కమిటీ చైర్మన్ గా ఆంధ్రలో ఓటు,ఆధార్ కార్డ్ ఉన్నవారినే నియమించాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను మాఏపీ వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా కోరారు.ఈమేరకు ఆయన రాష్ట్ర సచివాలయంలో మంగళవారం మంత్రిని కలిసి అభ్యర్థించినట్లు తెనాలిలో మీడియాకు వెల్లడించారు.ఆంధ్రాలో ఓటు,ఆధార్ కార్డ్ ఉన్న సినీ ప్రముఖులను మాత్రమే ప్రభుత్వం నియమించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.అయితే అందులో తన పేరు మినహాయించవలదిగా కోరినట్లు దిలీప్ రాజా తెలిపారు.తాను పదవులకు,సన్మానాలకు దూరమని ఆయన స్పష్ట స్పష్టం చేశారు.త్వరలో సినిమాలకు నంది అవార్డులను ప్రభుత్వం ప్రకటిస్తున్న నేపథ్యంలో ఆంధ్రులకే నందులు ఇవ్వాల్సిందిగా ఆయన మనవి చేశారు.తెలంగాణాలో టాక్సు చెల్లిస్తూ ఆంధ్రాలో సినిమా టిక్కెట్లు రేట్లు పెంచమని కోరడం ఆంధ్ర ప్రేక్షకులను దోపిడీ చేయడం కాదా? అని దిలీప్ రాజా ప్రశ్నించారు.మంత్రిని కలసినవారిలో నిర్మాత రావూరి సురేష్ బాబు ఉన్నారు.



## పెదకొండూరు లో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన కూటమి నాయకులు

**దుగ్గిరాల, ఏప్రిల్7, (ప్రభాతవార్త):** దుగ్గిరాల మండలం పెదకొండూరు గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో



ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును కూటమినాయకులు స్వయంగా అనారోగ్య బాధితురాలి ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఇసుకపల్లి మేరీ కి మంజూరైన రూ.36,760 ల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత,గ్రామపార్టీ అధ్యక్షులు మొలబంటి ధనుంజయరావు,జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు హేమంత్,కుంపటి వెంకటరత్నం,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండూరు నరసింహ,దుగ్గిరాల యార్డ్ వైస్ ప్రెసిడెంట్ సురగాని రవికిషోర్,కేసంనేని వాసుబాబు తదితరులు, బాధితులకు చెక్కు అందజేశారు. ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంగళగిరి శాసనసభ్యులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి,స్థానిక కూటమి నాయకులకు బాధిత కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## కొండపాటూరులో తిరునాల్లో భక్తులకు మజ్జిగ పంపిణి

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కాకుమాను మండలంలోని కొండపాటూరు గ్రామ పోలేరమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ చేసినట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరత్తయ్య మాట్లాడుతూ.. కొండపాటూరు గ్రామంలో శ్రీ పోలేరమ్మతల్లి తిరణాల సందర్భంగా శిడిమహోత్సవాన్ని దర్శించుకోవడానికి విచ్చేయుచున్న భక్తులకు కాకుమాను మండల జనసేన పార్టీ ఆధ్యక్షుడు గడ్డం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల కమిటీ సహకారంతో మజ్జిగ పంపిణి చేసినట్లు చెప్పారు. జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాధ్, ప్రత్తిపాడు మండల ఆధ్యక్షుడు మెరికేనపల్లి సాంబశివరావు, పెదనందిపాడు మండల అధ్యక్షుడు అముదాలపల్లి నరేంద్ర విచ్చేసినారు. అమ్మవారు దర్శనానికి విచ్చేసిన భక్తులకు వేసవి కాలంలో దాహార్తిని తీర్చడానికి ఉదయం నుండి సాయంత్రం వరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం



నిర్వహిస్తున్న గడ్డం శ్రీనివాసరావు మరియు మండల కమిటి నాయకులు, ఇందుకు సహకరిస్తున్న జనసైనికులను , కార్యకర్తలను అభినందించినారు. కార్యక్రమంలో కాకుమాను జనసేన పార్టీ మండల కార్యదర్శులు రెడ్డినాగరాజు, పుప్పాల పూర్ణ, కొండపాటూరు గ్రామ అధ్యక్షుడు పొన్నం గోపి, కొల్లిమర్ల గ్రామ అధ్యక్షులు వట్టికూటి నాగార్జున, రేటూరు గ్రామ ఆధ్యక్షుడు కారసాల రమేష్, వెంకట్రావు, రవీంద్ర, అప్పయ్య, తరుణ్, సుబ్బారావు, తదితర జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి భార్యకు రూ.1,50,000 అందజేసిన తెదేపా నాయకులు

**పెదనందిపాడు ఏప్రిల్ 7,(ప్రభాతవార్త)** పెదనందిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తొండెపు శ్రీనివాసరావు భార్య తొండెపు పద్మావతి కి మంగళవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన ప్రమాద బీమా క్రింద లక్ష యాభై వేల రూపాయల చెక్కు అందజేశారు. తొండపు శ్రీనివాస రావు 2023 వ సంవత్సరంలో జనవరి నెలలో రోడ్డు ప్రమాద కారణంగా మరణించారు. అప్పటి వైసిపి



గవర్నమెంట్ పట్టించుకోకపోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ప్రమాద బీమాను తెలుగుదేశం పార్టీ తరఫున అందించడం జరిగినది అని పెదనందిపాడు మండల పార్టీ అధ్యక్షులు కోడూరి రాంబాబు పెదనందిపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు రావి శివరామకృష్ణయ్య ప్రత్తిపాడు నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి దివ్వి నాగరాజు లు తెలిపారు. కన్నీటి పరమైన మృతుని భార్య పద్మావతి మాట్లాడుతూ. భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు తెలుగుదేశం ప్రభుత్వం సహాయం చేయడం పట్ల కూటమి ప్రభుత్వ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మహాప్రస్థానంలో గదులు ప్రారంభం

**గుంటూరు విద్య ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మహాప్రస్థాన బొంగరాల బీడు గుంటూరులో ప్రజల ఉపయోగార్థం నిర్మించిన భవనం లోని పలు గదులను బుధవారం ఉదయం11:00 గంటలకు కమిటీ వారు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో గదుల నిర్మాణ దాతలు కీర్తిశేషులు ఏలూరి సుబ్బరాయుడు ధర్మపత్ని చెన్నమ్మ జ్ఞాపకార్థంవారి కుమారులు శ్రీయుతులు వెంకటేశ్వరరావు,వెంకట్రావు ల చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగునున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు

## ఎన్జీఓ అసోసియేషన్ కమిటీలో 4గురికి స్థానం

**తెనాలి టౌన్, ఏప్రిల్7,(ప్రభాతవార్త):** ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తెనాలి కమిటీ అద్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. స్థానిక కొత్తపేట ఎన్జీవోస్ హోమ్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో తెనాలి యూనిట్ సంఘం అధ్యక్షులు వి.బిక్షాలు అధ్యక్షత వహించారు.తెనాలి కమిటీ కార్యవర్గంలో ఖాళీగా ఉన్న



నాలుగు పోస్టులకు కోఆప్షన్ ద్వారా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.జిల్లా కమిటీ జాయింట్ సెక్రెటరీ కె. నరసింహారావు అబ్జర్వర్గా పాల్గొని ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. తెనాలి కమిటీ వైస్ ప్రెసిడెంట్ గా తెనాలి సుధాకర్(వాణిజ్య పన్నుల శాఖ) జాయింట్ సెక్రెటరీలుగా గేరా వెంకటేష్(పశుసంవర్ధక శాఖ) కె.వికాస్ చంద్ర( సచివాలయ వార్డ్ సెక్రటరీ) డిఇసి మెంబరుగా షేక్ ఆదిల్ హుస్సేన్(జలవనరుల శాఖ) ఎన్నికయ్యారు.అనంతరం నరసింహారావు మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష,కార్యాదర్శిల సహకారంతో ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగులకు పెండింగులో ఉన్న రూ.7059 కోట్లు బిల్లులను ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు. పెండింగులో ఉన్న నిధులు విడుదలకు కృషిచేసిన సహచర సంఘ నాయకులకు, ప్రభుత్వానికి అభివాదాలు తెలియజేశారు.నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై సంఘం తరపున అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకంతో గెలిపించిన సహచర ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. తెనాలి యూనిట్ అధ్యక్షులు బిక్షాలు మాట్లాడుతూ సమావేశాన్ని నిర్వహించిన కార్యవర్గానికి, కో ఆప్షన్ కు సహకరించిన జిల్లా, అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ

కార్యక్రమంలో తెనాలి యూనిట్ కార్యదర్శి సాయి కృష్ణ, కోశాధికారి దాసరి అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

## భారతీయ హిందూపరిషత్ జిల్లాకార్యవర్గం నియామకం

**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్7, (ప్రభాతవార్త):** భారతీయ హిందూ పరిషత్ గుంటూరు జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మంగళవారం తెనాలి పట్టణంలోని గంగానమ్మపేటలో గల, గుంటూరు



జిల్లా భారతీయ హిందూ పరిషత్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి యేళ్ల కామేశ్వరరావు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గుంటూరు జిల్లా భారతీయ హిందూ పరిషత్ అధ్యక్షులుగా ఐనంపూడి శ్రీకాంత్, జిల్లా కో ఇన్చార్జిగా వెనిగళ్ళ సాయికుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా మానేపల్లి త్రినాథ్ చారి,తోట శివశంకర్, మల్లిబోయిన కొండయ్య, దమ్ము వెంకటేశ్వరరావు లను నియమించామని,అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా జాలాది వినోద్ కుమార్, పాపోలు సుబ్రహ్మణ్యం,బట్టి కళ ముని కుమార్,పి.టి. అవధాని లను నియమించినట్లు,ఆయన తెలిపారు. భారతీయ హిందూ పరిషత్ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు ఐన పవనేష్ జి మహారాజ్ ఆదేశాల మేరకు, భారతీయ హిందూ పరిషత్ గుంటూరు జిల్లా కార్యవర్గాన్ని నియమించటం జరిగిందని, దీనిలో భాగంగా సభ్యులందరూ కుల రహిత హిందూ సమాజ నిర్మాణం కోసం,హిందూ ఐక్యత కోసం, దేవాలయాల పరిరక్షణ కోసం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం, కట్టుబడి ఉంటామని ప్రమాణం చేసినట్లు,గుంటూరు జిల్లా భారతీయ హిందూ పరిషత్ ఇన్చార్జ్ యేళ్ల కామేశ్వరరావు తెలిపారు.

## శ్రీ విద్యా భారతి కాన్వెంట్ 31వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** శ్రీ విద్యా భారతి కాన్వెంట్ 31వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక వసంతరాయపురం 3వలైను లోని పాఠశాలనందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ స్పైసెస్ బోర్డు డైరెక్టర్ కొత్తూరి వెంకట సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, నేరెళ్ళ మాధవరావు మరియు కారశెట్టి రమేష్ పాల్గొనారు. ఈసందర్భంగా కొత్తూరి సుబ్బారావు మాట్లాడుతు పిల్లలు శ్రద్ధగా చదువుకొని జ్ఞానాన్ని సంపాదించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. వెలగలేటి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ ఆటలలో కూడా రాణించాలని శారీరకంగా మానసికంగా విద్యార్థులు ధృఢంగా ఉండాలని తెలిపారు. తదుపరి విద్యార్థులకు ఆటల పోటీలు వ్యాసరచన, డిబెట్, డ్రాయింగ్, సింగింగ్ ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పాఠశాల డైరెక్టర్ కె.సి.వై. రాజేష్ నాయుడు, ప్రిన్సిపల్ కె.అరుణ కుమారి మరియు ఉపాధ్యాయినులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ కప్ షూటింగ్లో ముఖేష్,ఫలక్ ద్వయానికి స్వర్ణం

### -సీనియర్,జూనియర్ విభాగాల్లో ప్రపంచ రికార్డు సృష్టించిన భారత ద్వయం

**గుంటూరు లీగల్,ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** వరల్డ్ కప్ షూటింగ్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ముఖేష్ నేలపల్లి (గుంటూరు),ఫలక్ ల ద్వయం ప్రపంచ రికార్డుతో స్వర్ణ పతకం కైవశం చేసుకున్నారు.ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి ఈనెల 13వరకు స్పెయిన్లోని గ్రెనడాలో 10మీటర్ల ఎయిర్ పిస్టల్,ఎయిర్ రైఫిల్ సీనియర్ ప్రపంచ కప్ పోటీలు జరుగుతున్నాయి.పోటీల తొలిరోజైన మంగళవారం జరిగిన 10మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ ఈవెంట్లో తొలుత జరిగిన రిలేలో 600పాయింట్లకు గాను ముఖేష్ (294), ఫలక్(287)ల జంట 581స్కోర్తో రెండో స్థానంలో నిలిచింది.చైనాకు చెందిన హుకాయ్ (295),యావో క్యాన్జున్ (291)ల జంట 586స్కోరుతో ప్రథమస్థానంలో నిలిచారు.తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన చైనా,ఇండియా,హంగేరీ,అమెరికా జట్ల మధ్య జరిగిన పతకపోరులో ముఖేష్ (244.7) ఫలక్ (243) ద్వయం తొలి నుంచే పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.ప్రపంచ రికార్డు స్కోర్ (487.7)తో భారతదేశానికి తొలి స్వర్ణ పతకం అందించారు.చైనా జంట యావో క్యాన్జున్ (242.2) హు కాయ్(242.6)లు రజత పతకం గెలిచారు.హంగేరీ జంట మేజర్ వెరోనికా,నాగి.ఏ జంట (414.9) కి కాంస్య పతకం లభించింది.అమెరికా జంట ఎన్ తోబర్ ఫ్రాడ్,మౌరర్ ఎన్లు 349.1స్కోర్తో 4వ స్థానంలో నిలిచారు.

**-ముఖేష్ మనోడే..**




స్థానిక డొంకరోడ్డు, శ్రీనగర్కు చెందిన ముఖేష్ కెఎల్ యూనివర్సిటీలో బిటెక్ 4వ సంవత్సరం చదువుతున్నాడు.గత ఏడాది వరకు జూనియర్ విభాగంలో పోటీపడ్డ ముఖేష్ వివిధ విభాగాల్లో మొత్తం 22అంతర్జాతీయ పతకాలు సాధించాడు .సీనియర్ విభాగంలో పోటీ చేసిన తొలి వరల్డ్ కప్లోనే హర్యానాకు చెందిన ఫలక్తో కలసి ప్రపంచ రికార్డు స్కోర్ సాధించి స్వర్ణ పతకం గెలవడం విశేషం.

# ఇంగ్లాండ్ సిఐఎంఏ సంస్థతో ఏఎన్‌యు ఎంఓయు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్7, ప్రభాతవార్త: ఏఎన్‌యు ఇంగ్లాండ్‌లోని చార్టర్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సిఐఎంఏ)తో ఎంఓయు (అవగాహన ఒప్పందం) కుదుర్చుకుంది. మంగళవారం



వీసీ ఆచార్య గంగాధరరావు సమక్షంలో సిఐఎంఏ సంస్థ ఇండియా హెడ్ తస్నీం కపాసే, ఏఎన్‌యు రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఎంఓయు పత్రాలు

మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంఓయు వివరాలను రెక్టార్ ఆచార్య ఆర్. శివరాం ప్రసాద్ వెల్లడించారు. సిఐఎంఏ సంస్థ ఏఎన్‌యుకు చార్టర్డ్ గ్లోబల్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్ (సిజిఎంఏ) అర్హత, ఫైనాన్స్ లీడర్‌షిప్ ప్రోగ్రాంను ప్రోత్సహించేందుకు అవసరమైన ప్రచార సామాగ్రిని అందిస్తుందన్నారు. విద్యార్థులకు సిఐఎంఏ అర్హతలు, సిజిఎంఏ ఎఫ్ఎల్‌పి, ఇతర సంబంధిత కోర్సులపై సమగ్ర అవగాహన కల్పించేందుకు వివిధ కౌన్సెలింగ్ సెషన్లు, మార్గనిర్దేశక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. అలాగే దీనికి అదనంగా ఏఎన్‌యు అధ్యాపకులకు ఎఫ్‌డీపీలు, నిపుణుల ఉపన్యాసాలు, కాన్ఫరెన్స్‌లు నిర్వహించడం ద్వారా నైపుణ్యాల పెంపు, అంతర్జాతీయ ప్రమాణాల మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ విద్య, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, ప్రపంచస్థాయి కెరీర్ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. సందర్భంలో సిఐఎంఏ అధికారిక భాగస్వామిగా ఉన్న మ్యాక్సీయన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సిఇఓ డాక్టర్ రాజేంద్ర, విజయవాడ బ్రాంచ్ హెడ్ రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఎఫ్ఏ విద్యార్థుల కళా ప్రదర్శన

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్7, ప్రభాతవార్త: ఏఎన్‌యులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ ఆధ్వర్యంలో బిఎఫ్ఏ చివరి ఏడాది విద్యార్థులు తమ ఇంటర్న్‌షిప్ సమయంలో సృష్టించిన కళాకృతులతో ప్రత్యేక కళా ప్రదర్శనను మంగళవారం ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శనలో శిల్పాలు, చార్కోల్‌వర్క్స్, పెయింటింగ్స్, మ్యూరల్స్ వంటి విభిన్న రకాల కళాకృతులు ఉన్నాయి. ఈ ప్రదర్శనను ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య కె.గంగాధరరావు ప్రారంభించారు. విద్యార్థుల సృజనాత్మకతను అభినందిస్తూ, ఇలాగే ప్రదర్శనలు వారి ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్, రూసా కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.మురళీమోహన్, పిజి అడ్మిషన్ల డైరెక్టర్ ఆచార్య వి.బ్రహ్మాజీరావు, ఫైన్‌ఆర్ట్స్ కోఆర్డినేటర్ పి.దేవకాంత్, అధ్యాపకులు బి.శేఖర్‌బాబు, పి.శ్రీనివాసరావు, బి.జాన్ రత్నబాబు, వి.వీరయ్యలు పాల్గొన్నారు. బిఎఫ్ఏ విద్యార్థులు యుగంధర్, అనిల్ మనోహర్, హేలీన, కస్తూరి, సునీల్, గణేష్, వెంకట్, ఏబెల్, సాగరిక, ప్రశాంత్ తదితరులు కళాకృతులు ప్రదర్శించారు.



**నేడు ఏఎన్‌యుకు మంత్రి సవిత రాక**

ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాగార్జున వర్సిటీలో బుధవారం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పై వర్క్‌షాపును ఈడబ్ల్యూఎస్, బీసీ, చేతివృత్తుల శాఖ మంత్రి సవిత ప్రారంభించనున్నారు.

# వైభవంగా కొండపాటూరు పోలేరమ్మ తల్లి తిరునాళ్ల

వట్టిచెరుకూరు (కొండపాటూరు), ఏప్రిల్ 7, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, కాకుమాను మండలంలో ప్రసిద్ధి చెందిన కొండపాటూరు గ్రామంలో సుమారు నాలుగు వందల సంవత్సరాల క్రితం



స్వయం భూదేవిగా వెలసిన శ్రీ పోలేరమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా తీసుకువచ్చిన పూలతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. మంగళవారం తెల్లవారుజాము నుండే ఆర్టీసీ బస్సులు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలపై భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీ ఎత్తున ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసుకుని ఈ ఉత్సవానికి తరలివచ్చారు. దీంతో గ్రామమంతా జనసంద్రంగా మారింది. భక్తులు మేళతాళాలు, వాద్యాల నడుమ నృత్యాలు చేస్తూ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. గ్రామస్తులు కుంకుమ బండ్లను ప్రత్యేకంగా పూలతో అలంకరించి మధ్యాహ్నం గం.3ల నుండి ప్రదర్శనగా తీసుకువచ్చి ఆలయము వద్ద ప్రదక్షిణలు చేశారు. అనంతరం సిడి పెళ్ళికొడుకును, అమ్మవారి స్వరూపమైన మేకపోతును ఊరేగింపుగా తీసుకువచ్చారు. పూజల తర్వాత సిడిమాను ఊయల బోనులో మేకపోతును ఉంచారు. యువకులు, గ్రామస్తులు, భక్తులు సిడిమాను లాగుతూ గ్రామంలో ఊరేగించారు. తిరిగి ఆలయం ఎదుట సిడిమాను ఏర్పాటు చేశారు. ప్రజలు తమ పంట ఉత్పత్తులను సిడిమానుకు కట్టారు. సిడిమాను ఉత్సవం చూసేందుకు వచ్చిన భక్తులు ఊయల బోనుకు జీడియలు విసిరి భక్తిని చాటుకున్నారు. భక్తులు పొంగళ్ళు చేసి నైవేద్యాలు పెట్టారు. సిడిమాను మహోత్సవాన్ని తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. కొన్ని సేవా సంఘాలు భక్తులకు తమ సేవలు అందించాయి. వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలు అందించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు సతీ సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రానికి అమ్మవారి తిరునాళ్లను తిలకించేందుకు భక్తుల తాకిడి పెరిగింది. పోలీసులు రంగంలోకి దిగి ప్రశాంతంగా భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకున్నారు. స్థానిక తహసిల్దార్, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, స్థానిక ఎండోమెంట్ ఈవో, గ్రామస్తులు, దేవదాయ శాఖ అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కొన్ని సంఘాల నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వివిధ ఫౌండేషన్ లు, చారిటబుల్ ట్రస్ట్ ల సహకారంతో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రత్తిపాడు సీఐ జి.శ్రీనివాసరావు, కాకుమాను ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. స్థానికంగా నిర్మించిన విద్యుత్ ప్రభ భక్తులను ఆకట్టుకుంది.

## పెదనందిపాడులో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్యూబా సంఘీభావ సభ

**పెదనందిపాడు ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)** అమెరికా సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా,క్యూబా కు సంఘీభావం గా మంగళవారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావ సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు అధ్యక్షత వహించగా. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ లాటిన్ అమెరికాలో కోటి జనాభా కలిగిన చిన్న దేశం క్యూబా తనకు లొంగటం లేదని ఆ దేశం పై అమెరికా కక్ష కట్టి ఆరు దశాబ్దాలుగా కత్తులు దూస్తుందన్నారు. ఇరాన్ మీద అమెరికా,



ఇజ్రాయిల్ దాడులు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే అని, తర్వాత టార్గెట్ క్యూబా నే అని బెదిరిస్తుందన్నారు. తన మాట వినని దేశాలను దురాక్రమణ చేయటం, తనను వ్యతిరేకించే దేశాధ్యక్షులను చంపి వేయటం అమెరికా చేస్తున్న దురాగతమని తెలిపారు. అమెరికా అప్పటి క్యూబా అధ్యక్షుడు ఫైడల్ కాస్ట్రో ను చంపటానికి 90 సార్లు కుట్ర చేసి విఫలమైందన్నారు. బొలీవియాలో చేగువేరా, చిలీ లో అలెండీ, ఇరాక్ లో సద్దాం హుస్సేన్, లిబియాలో గడాఫీలను చంపిందని ఈ సందర్భంగా తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్ ను సర్వనాశనం చేసిందని, ఇటీవల వెనిజులా అధ్యక్షులు ముదురో దంపతులను అర్ధరాత్రి అపహరించుకు పోయారన్నారు. తాజాగా జరుగుతున్న యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హత్య చేశారని, త్వరలో గ్రీన్ ల్యాండ్, లెబనాన్ పై యుద్ధం చేస్తామని అంటున్నారు. ఆయా దేశాలకు అణ్వాయుధాలు, టెర్రరిస్టులు, మాదకద్రవ్యాల ముద్రలు వేసి ప్రచారం చేస్తుందన్నారు. వీటన్నింటి వెనక ఆయిల్ సంపదను, సహజ వనరులను స్వాధీనం చేసుకోవడమే అసలు రహస్యమని అన్నారు. కాస్ట్రో నాయకత్వంలో చిన్న కరేబియన్ దేశం సోషలిస్ట్ క్యూబా అనేక విజయాలు సాధించింది. విద్యా, వైద్యంలో దూసుకుపోయింది. అమెరికా హెచ్చరికలకు తలవంచలేదని చెప్పారు. అలీనోద్యమానికి భారతదేశంలో కలిసి నాయకత్వం వహించిందని , మన దేశానికి మిత్ర దేశంగా ఉందని తెలిపారు. ప్రపంచంలో ఏ దేశానికి కష్టం వచ్చినా క్యూబా నుండి వందల సంఖ్యలో డాక్టర్లు వెళ్లి సేవలందించారని, కరోనా సమయంలో అనేక దేశాలకు వైద్య బృందాలను, వ్యాక్సిన్లు పంపించారని గుర్తు చేశారు. అటువంటి పరోపకారి క్యూబా పై అమెరికా ఆంక్షలు పెట్టి లొంగ తీసుకోవాలని విఫల ప్రయత్నం చేస్తుందన్నారు. వెనిజులా, రష్యా , మెక్సికో దేశాల నుండి క్యూబా కు వచ్చే చమురును అడ్డుకుంటుందని, దేశం అంధకారంలోకి వెళ్ళిందని, వైద్య సేవలు, శస్త్ర చికిత్సలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపారు. పాఠశాలలు, కర్మాగారాలు, మంచినీటి సరఫరా, వ్యవసాయం, ప్రజా రవాణా స్తంభించి పోయాయని, తీవ్ర ఆహార కొరత, మందులు కొరత ఏర్పడిందని తెలిపారు. ఇండియాతో సహా 185 దేశాలు అమెరికా ఆంక్షలు నిరసిస్తున్నా అగ్రరాజ్యమని చెప్పుకునే అమెరికాకు ఏమాత్రం మానవత్వం లేదన్నారు. అమెరికా యుద్ధోన్మాదం వలన మన దేశంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్, స్టీలు, సిమెంటు సహా అన్ని ధరలు పెరిగిపోయాయని, చిన్న హోటల్లు, వీధి వ్యాపారాలు ఆగిపోయాయి అన్నారు. ధాన్యం, అరటి, రొయ్యలు, కోడిగుడ్లు, మొక్కజొన్న, పొగాకు, పత్తి, పండ్లు ఎగుమతులు ఆగిపోయి, ధరలు పడిపోయి రైతాంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న క్యూబా కు సహాయం అందించడం, సంఘీభావం తెలపటం మనందరి మానవతా కర్తవ్యం అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచానికే సాయం చేసిన చేతులకు కష్ట కాలంలో స్నేహహస్తం అందించటం, సాయం చేయటం మన విధి అని, అమెరికా వల్ల కష్టాల్లో ఉన్న క్యూబా కోసం మనం నిలబడితే మానవత్వం నిలబడుతుందన్నారు. ఆక్సిజన్ అందక గిలగిలలాడుతున్న పసిప్రాణాలు నిలబడతాయని చెప్పారు. మానవాభివృద్ధిలో ప్రపంచానికే ఆదర్శంగా ఉన్న క్యూబాకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు నూర్ భాషా సుభాని సాహెబ్, రైతు సంఘం నాయకులు చెన్నుపాటి సురేంద్ర లు మాట్లాడారు. అనంతరం క్యూబా సంఘీభావ నిధి వసూలు కార్యక్రమం ప్రారంభించారు .ఈ సమావేశం లో సిపిఎం నాయకులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, పి. భువనేశ్వరి, మద్రి లక్ష్మి, షేక్ షమీ, రైతు సంఘం నాయకులు పోపూరి సుధీర్, కుట్టు శిక్షణ టీచర్ కొర్రపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శినిలో ఏఐ,రోబోటిక్స్ పై వర్క్‌షాప్

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : మండలంలోని కుర్నూతుల ఐదో మైలు వద్ద ఉన్న ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కృత్రిమ మేధస్సు(ఏఐ), రోబోటిక్స్ పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగపూర్ వ్యోబోటిక్స్ ఫౌండర్ మరియు సీఈవో చంద్ గుడి హాజరయ్యారు. ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ..రోబోటిక్స్ అనేది అత్యంత వినూత్నమైన సాంకేతికతలలో ఒకటన్నారు. ఇది భవిష్యత్తులో దాదాపు అన్ని అనువర్తనాలలో తన స్థానాన్ని సంపాదించుకోబోతుందని వివరించారు. రోబోటిక్స్ అనేది నిజంగా ఒక బహుళ విషయ రంగం, సైన్స్‌లోని మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ మరియు ప్రోగ్రామింగ్ రంగాలను మిళితం చేస్తుందని చెప్పారు. విద్యార్థులకు దీనిపై శిక్షణ ఇవ్వడం, క్రమం తప్పకుండా ఇంటరాక్టివ్ సెషన్‌లు, వర్క్‌షాప్‌లను నిర్వహించడం ద్వారా పదునైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు అలబడతాయన్నారు. అందువల్ల గణితం, సైన్స్ మరియు ఇంజనీరింగ్ భావనల యొక్క ఆచరణాత్మక అనువర్తనాలను పరిచయం చేయడానికి ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రోబోటిక్స్ ప్రక్రియలో టెక్నాలజీ యొక్క ఆచరణాత్మక అంశాలను అనుభవించడంతో పాటు, తార్కిక ఆలోచన, సృజనాత్మకత, కమ్యూనికేషన్ మరియు ఆత్మవిశ్వాసం వంటి అనేక నైపుణ్యాలను పెంపొందించుకొచ్చాన్నారు. రెండవ అంశం కృత్రిమ మేధస్సు (ఏఐ) అంటే నేర్చుకోవడం, సమస్యలను పరిష్కరించడం, మానవులతో ముడిపడి ఉన్న మానసిక పనులను కంప్యూటర్లు మరియు యంత్రాలతో చేయగల సామర్థం అన్నారు. న్యూరల్ నెట్వర్క్ లు, డీప్ లెర్నింగ్, మరియు నియమ ఆధారిత వ్యవస్థలతో సహా ప్రధాన ఏఐ సాంకేతికతలు చాలాకాలంగా తెలిసినప్పటికీ గత శతాబ్దంలో అవి నాటకీయంగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఏఐ మనతోనే ఉంటుందని, రాబోయే రోజుల్లో ఒక విప్లవాత్మక శక్తిగా నిలుస్తుందని వాగ్దానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డివివి ఎస్. ఫణికుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె.కిరణ్ కుమార్, డైరెక్టర్ చందు రవికుమార్, వివిధ శాఖల హెచ్ఓడి లు, అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.




# చిల్లర రాజకీయాలు చేస్తున్న అంబటి పై తెదేపానేతలు ఆగ్రహం

పొన్నూరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త: గత రెండు రోజులుగా పట్టణంలో వ్యక్తుల మధ్య జరిగిన గొడవలను తన రాజీయ లబ్దికోసం అంబటి మురళీకృష్ణ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని టిడిని నాయకులు దుయ్యబట్టారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి ఎస్సీ నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు మాట్లాడుతూ బాణాల దుర్గాప్రసాద్, దేవరకొండ గోపి అనే వ్యక్తుల మధ్య జరిగిన గొడవను పార్టీలకు అంటగట్టే ప్రయత్నం చేయడం నీచరాజకీయ సంస్కృతికి నిదర్శనమన్నారు. ధూళిపాళ్ళ కుటుంబం గురించి మాట్లాడే నైతిక హక్కు అంబటికి లేదన్నారు. ప్రజల కోసం, సంక్షేమం కోసం ఎంతవరకైనా వెళ్ళే నైజం ధూళిపాళ్ళ కుటుంబానిదన్న విషయం మురళీకృష్ణ గ్రహించకపోవడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. మేము కూడా నీ గురించి మాట్లాడితే తట్టుకోలేవని హెచ్చరించారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎద్దు సోంబాబు మాట్లాడుతూ మురళీకృష్ణ ఎవరి కోసం ధర్నా, రాస్తారోకో చేస్తున్నారో తెలుసుకోవాలన్నారు. దేవరకొండ గోపి అనే వ్యక్తిపై 2012లో 307కేసు నమోదైన మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. గోపి తమ్ముడు శంకర్‌పై 11కేసులు ఉన్నాయన్నారు. గోపి మేనల్లుడు కట్టా వాసుదేవ్ అలియాస్ టింకుపై 8కేసులు ఉన్నాయన్నారు. ఆ కేసులు ఎంటో తెలుసా రాత్రి వేళల్లో రైలు దిగి వస్తున్న ఆడవాళ్ళను, ఒంటరిగా ఉన్న మగవారిని దారికాచి ఆపి వారిని బెదిరించి కొట్టి వాళ్ళ దగ్గర ఉన్న విలువైన వస్తువులను దోచుకోవడమన్నారు. అలాంటి డెయిట్స్‌కు మద్దతుగా అంబటి మురళీకృష్ణ రోడ్డెక్కడాన్ని పునరాలోచన చేసుకోవాలన్నారు. పట్టణ ఎస్సీ సెల్ యువ



నాయకుడు చిల్కా విజయ్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఇరువురు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను అంబటి మురళీకృష్ణ రాజకీయ ప్రయోజనం కోసం ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌పై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు అంబటి మురళీకృష్ణకు తగినవి కాదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. కుల, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడం అంబటికి భావ్యం కాదన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయలేక ఇలాంటి తప్పుడు కేసులు వెనకేసుకొస్తూ రోడ్లపై ధర్నాలు చేస్తున్నారన్నారు. అధికార పార్టీలో ఉన్న మేము..నేడు మా ఎమ్మెల్యే కాన్వాయ్‌పై దాడి చేయడానికి ప్రయత్నించారు. అయినా మేము సహించాం అది మా పార్టీ నేర్పిన సంస్కారమన్నారు. అదే మా నాయకుడు ఒక్క సైగ చేస్తే మీరు అక్కడ కూర్చోగలిగేవారా? అని ప్రశ్నించారు. మీరు చేసిన పనిని తాము పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బెనర్జీ, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోటకూర నరేష్ తదితరులున్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రత్యేకాధికారులు భాగస్వాములు కావాలి : ఎంపిపి భవనం పద్మలీల

**పొన్నూరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతోందని, గ్రామస్థాయిలో ప్రత్యేకాధికారులందరూ సమిష్టిగా పనిచేసి సత్ఫలితాలు సాధించే విధంగా భాగస్వాములు కావాలని ఎంపిపి భవనం పద్మలీల కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాయలంలో ఎంపిపి భవనం పద్మలీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇప్పటి వరకు గ్రామాభివృద్ధిలో భాగస్వాములై తాజా మాజీలైన సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను




క్షేత్రస్థాయికి చేర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందన్నారు. ప్రజలకు అధికారులందరూ చేరువై వారి మెప్పు పొందేవిధంగా పనిచేయాలన్నారు. అనంతరం శాఖల వారీగా ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**ఖరీప్ సీజన్‌లో యూరియా కొరత ఉండదు: మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు**

రాబోయే ఖరీప్ సీజన్‌లో వర్షపాతం తగినంత నమోదు కాదని, యూరియా కొరత ఉంటుందనే అపోహలను రైతులు ఎవరూ విశ్వసించవద్దని మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సూచించారు. రైతులు భూసారాన్ని పెంచుకునేందుకు జీలుగ, పిల్లిపెసర, జనుములతోపాటు 32రకాల పైర్లను భూమిలో పెంచి ఆ తర్వాత కలియదున్నినట్లయితే భూసారాన్ని పెంచుకోవచ్చన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామస్థాయి అధికారులు ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు.

**ప్రభుత్వ పాఠశాల్లో పిల్లలను చేర్పించేందుకు సహకరించండి: మండల విద్యాశాఖాధికారి దూపం రాజు**

మండలంలో 87ప్రభుత్వ పాఠశాలలు, 25ప్రైవేట్ పాఠశాలలు వెరశి 117ఉన్నాయన్నారు. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు 1276మంది హాజరు కావాల్సి ఉండగా 1271మంది హాజరై పరీక్షలు వ్రాసినట్లు చెప్పారు. ఓపెన్ స్కూల్ ద్వారా కూడా 104మంది విద్యార్థులు 87మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసినట్లు తెలిపారు. దాతల సహకారంతో బ్రాహ్మణకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపియుపి దండమూడి, తదితర పాఠశాలలకు మంచినీటి వసతి కల్పించామన్నారు. ఒక సంవత్సరం పాటు దాతలే వాటి నిర్వహణను చూస్తారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుతున్న 250మంది పిల్లలతో పాటు ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన మరో 19మంది మొత్తం 269మందికి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లు చెప్పారు.

**గృహనిర్మాణ పథకంపై లబ్దిదారులకు అవగాహన కల్పించండి: గృహనిర్మాణశాఖ ఎఈ శ్రీనివాసరావు**

ప్రస్తుతం గృహనిర్మాణ పథకంలో రెండు రకాల పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్టీఆర్ స్కీము ద్వారా గృహాలు నిర్మించుకోవడం, రెండోది గ్రామీణ గృహనిర్మాణం. లబ్దిదారులందరూ చాలా అవగాహనతో ఉన్నారన్నారు. లబ్దిదారులు ఇంటి నిర్మాణాలకు సంబంధించిన మంజూరు వచ్చిన తర్వాత మాత్రమే ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా గ్రామస్థాయిలోని ప్రత్యేకాధికారులు లబ్దిదారుల్లో అవగాహన కల్పించాలని కోరారు.ఆవాజ్ యోజన పథకం ద్వారా 1892మందికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయడం జరిగిందన్నారు. అనుమతి వచ్చాక జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తయితే నిర్మాణాలు చేపట్టవచ్చన్నారు. అదేవిధంగా మరుగు దొడ్ల నిర్మాణానికి సంబంధించి 596బందికి గాను 397మంది మాత్రమే పూర్తి చేశారన్నారు. మిగిలినవారు కూడా మరుగు దొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి వారి ఇవ్వాల్సిన నగదును వారికి మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

**హెచ్‌పీవి వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి: మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హుస్సేన్**

ప్రస్తుతం మన్నవ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో 170మంది 14సంవత్సరాల బాలికలను గుర్తించడం జరిగిందన్నారు. వీరిలో ఇప్పటి వరకు 104మందికి హెచ్‌పివి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందన్నారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే చికిత్స సులభమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను అందజేస్తుందన్నారు. ప్రస్తుత వేసవిలో వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**స్వచ్ఛ రథాల ఉపయోగాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి: డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు**

గ్రామాల్లో తడి,పొడి,హానికర చెత్తలను వేర్వేరుగా సేకరించే విధంగా గ్రామీణుల్లో అవగాహన పెంచాలన్నారు. స్వచ్ఛ రథాల ప్రయోజనాన్ని ప్రజలకు వివరించి వాటి ఉపయోగాన్ని పెంచే విధంగా చూడాలన్నారు. చెత్తాచెదారాలను రోడ్ల పక్కన, కాలువల పక్కన పడేయకుండా జాగ్రత్తలు తీసుకునేవిధంగా ప్రత్యేకాధికారులు అప్రమత్తం చేయాలన్నారు. ఇంటిపన్ను, నీటి కుళాయి పన్ను వసూళ్ళలో పొన్నూరు మొదటిస్థానంలో ఉందన్నారు మండలంలో 17గ్రామ పంచాయితీల్లో నూరుశాతం పన్ను వసూలు చేసినట్లు చెప్పారు. సమావేశంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య,వివిధశాఖల మండలస్థాయి అధికారులు, గ్రామాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎం వర్సిటీలో ఏఆర్ వీఆర్ ఇన్నోవేషన్ వర్క్ షాప్

**మంగళగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** దేశంలో అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాల పట్ల యువతలో సరైన అవగాహన, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మంగళవారం ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (వీఆర్)



వర్క్ షాప్ ను నిర్వహించింది. యంగ్ ఇన్నోవేటర్స్ స్టెమ్ ల్యాబ్ తో కలిసి ఎస్ఆర్ఎం వర్సిటీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఇండోయూఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం మరియు హర్యానాలోని స్టెమ్ యూనివర్సిటీ లు వర్క్ షాప్ నిర్వహణకు సహకారం అందించాయి.ఈ వర్క్ షాప్ లో ఏఆర్, వీఆర్ అంశాలను ప్రాజెక్టు ఆధారిత పద్ధతిలో విద్యార్థులకు పరిచయం చేశారు. అమరావతి పరిసర పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి సుమారు 200 మందికి పైగా విద్యార్థులు ఈ వర్క్ షాప్ నకు హాజరయ్యారు.హర్యానాలోని స్టెమ్ యూనివర్సిటీ సహ వ్యవస్థాపకులు ధరంరాజ్ పవార్ వర్సిటీ మేకర్ స్పేస్ ఆఫీసర్ పరాస్ దేశ ముఖ్, ఆర్ అండ్ డీ హెడ్ మహ్మద్ ముస్తఫా, ఫెసిలిటేటర్లు దేవానంద్. శశాంక్ చదేలీలు వర్క్ షాప్ నకు హాజరై విద్యార్థులకు ఏఆర్ వీ ఆర్ యాప్ రూపకల్పన, వెబ్ ఎక్స్ ఆర్ టెక్నాలజీ, డిజైన్ థింకింగ్ విధానాలను వివరించారు.ఎస్ఆర్ఎం యూనివర్శిటీ ఉప కులపతి ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ తరహా వర్క్ షాప్ లు విద్యార్థులకు ఆధునిక సాంకేతికతలపై అవగాహన కల్పించడమే కాకుండా డిజిటల్ వరంగా వారు రాణించేందుకు నైపుణ్యాలను మెరుగుపరుస్తాయన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ స్టెమ్ వర్సిటీ సహ వ్యవస్థాపకులు ధరంరాజ్ పవార్ను సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ కల్లూర్ అసోసియేట్ డీన్ ఆచార్య జయశీలన్ మరుగయ్యన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ ప్రధాన్ పాల్గొన్నారు.

# వైకాపా నాయకుల పై కేసు నమోదు

**పొన్నూరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మరికొంత మంది వైకాపా నాయకులపై అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వైకాపా కార్యకర్తలను టిడిపి చెందినవారు అకారణంగా కొట్టి తీవ్రంగా గాయపరిచారని, అయితే ఈ విషయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అంబటి మురళీకృష్ణ నేతృత్వంలో సోమవారం ఉదయం సుమారు 3గంటల పాటు జీబీసిరోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. వైకాపా కార్యకర్తలపై దాడిచేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి, సెక్షన్-307, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జీబీసిరోడ్డుపై రాస్తారోకో ధర్నా చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది కలిగింది. ఇదే రోడ్డులో గుంటూరు వైపు వెళ్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కారును అడ్డగించి ఎమ్మెల్యే డౌన్....డౌన్....అంటూ నినాదాలు చేయడం, మోటారు సైకిళ్ళు, తదితర వాహనాలను రోడ్డుపై ఉంచి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారనే ఫిర్యాదుతో అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణంలోని బ్రాహ్మణ బజారుకు చెందిన ఊటుకూరి నాగ కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ విచారణ చేసి కేసు నమోదు చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, షేక్ నాజర్, ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, గేరా కుమారి, మంద్రు అనిత, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, డక్కుమళ్ళరవి, శ్యామల, షేక్ మౌలాలి, చింతలపూడి మురళీకృష్ణ, తురుమెళ్ళ ఆదాము, యందేటి వెంకటసుబ్బయ్య, కాలింత రమేష్, మొహమ్మద్(మాము), సైపుల్లా, గురా సంజీవ్, మిక్కిలి హెస్సిబా, షేక్ గౌస్, దేవరకొండ మరియమ్మ,కట్టు ఆదిలక్ష్మి, మూర్తిరాజు ఇంకా మరికొంతమందిపై కేసు నమోదు చేశారు.

# ఘనంగా తెదేపా నాయకులు పాతూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**మంగళగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం ఆవరణలో మంగళవారం రాత్రి మందిరం గోమాత గోశాల కన్వీనర్, టీడీపీ సీనియర్ నాయకులు పాతూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా



పాతూరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను ఆయన కట్ చేశారు. పలువురు పాతూరి యూత్ ప్రతినిధులు, టీడీపీ నాయకులు శ్రీనివాసరావును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. గో సేవ గోవిందుని సేవ అనే భారతీయుల నమ్మకాన్ని శ్రీనివాసరావు తూచా తప్పకుండా పాటిస్తూ గో సంరక్షణ చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారన్నారు. గ్రామంలో ఆయన టీడీపీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు. శ్రీనివాసరావుకు సాయినాధుని ఆశీస్సులు మెండుగా ఉండి సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనే శరత్, సునీల్, చల్లపల్లి కిరణ్, వీవీ లక్ష్మణ్, శీలం శ్రీనివాస్ అన్నే ధనుంజయ, యేళ్ల ప్రవీణ్, పాములపాటి మురళి పాల్గొన్నారు.

## హనుమజ్జయంతికి ప్రత్యేక ఏర్పాట్లు :కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్

**పొన్నూరు, ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** మే 12వ తేదీన జరిగే హనుమజ్జయంతి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు పలు అంశాలకు సంబంధించి టెండర్లను పిలుస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ తెలిపారు. పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామివారి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామివారి హనుమజ్జయంతి ఉత్సవాలకు ప్రత్యేక విద్యుత్ అలంకరణకు, పచ్చిపూలతో అలంకరణకు టెండర్లను పిలుస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగినవారు ఈ నెల 8వ తేదీ నుండి టెండర్ షెడ్యూల్స్ ఈ నెల 14వ తేదీ వరకు కొనుగోలు చేసుకోవచ్చన్నారు. 15వ తేదీ ఉదయం 10గంటలలోపు టెండర్ బాక్సులో వేయాలన్నారు.

## బిసి గురుకుల పాఠశాలలో ప్రవేశ ఎంట్రన్స్ పరీక్షకు హాల్ టికెట్స్ విడుదల



**నిజాంపట్నం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపట్నంలోని మహాత్మాజ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి నిర్వహించే ఎంట్రన్స్ పరీక్షకు హాల్ టికెట్లు విడుదల చేశామని ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 5వ తరగతిలో బ్యాక్‌లాగ్ సీట్లు భర్తీకి, ఇంటర్‌లో చేరేందుకు ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్లు విడుదల చేశామన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు.

# బాపట్ల జిల్లా వార్త



## నేడు వేమూరులో పిజిఆర్ఎస్ కార్యక్రమం

**వేమూరు ఏఫ్రియల్ 7 (ప్రభాతవార్త) :** మండల పరిషత్ కార్యాలయం వేమూరులో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వినోద్‌కుమార్ అధ్యక్షతన పిజిఆర్ఎస్ కార్యక్రమం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుందని మండలంలోని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి మండలంలోని అన్నిశాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

# రేపు సూరేపల్లెకు ముఖ్యమంత్రి రాక

**బాపట్ల, ఏప్రిల్7 ప్రభాతవార్త ప్రతినిధి:**

బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం సూరేపల్లె గ్రామంలో ఈ నెల 9వ తేదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న ఖీప్రజా వేదికఖీ, రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్



వి.వినోద్ కుమార్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనకు సమయం తక్కువగా ఉన్నందున హెలిప్యాడ్, ప్రజావేదిక నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

### ఏర్పాట్లలో నిమగ్నమైన యంత్రాంగం

### సూరేపల్లెలో పనులను పరిశీలించిన కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే ఆనందబాబు

ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త పి.వెంకటేశ్వర్లు, స్థానిక ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠలతో కలిసి కలెక్టర్ సూరేపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభా ప్రాంగణం, బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ఎస్పీతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, రేపల్లె, చీరాల ఆర్డీవోలు పి.గ్లోరియా, శ్రీదేవి, చంద్రశేఖర్ నాయుడు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, సర్వే ఏడీ శేషగిరిరావు, డీఎస్ఓ జమీర్ బాషా, డీఎంహెచ్ఓ విజయమ్మ, సివిల్ సప్లైస్ డీఎం శ్రీలక్ష్మి, ఆర్అండ్‌బీ డీఈలు అరుణ, నళిని, పంచాయతీ రాజ్ ఎస్ఈ రాజన్ బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డీఆర్‌డీఓ పద్మావతి, స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వెంకటరమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు చెప్పారు. భట్టిప్రోలు మండలంలోని సూరేపల్లి శివారు వేమవరం సమీపంలో 216 జాతీయ రహదారికి దక్షిణ దిక్కులో విస్తారమైన ప్రాంగణంలో ఈ నెల 9వ తేదీ సిఎం చంద్రబాబు సభ కోసం జరుగుతున్న వేదిక నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల వలన ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సభా వేదిక నిర్మాణంలో భాగంగా ప్రజలకు కూర్చునే సదుపాయం, రైతుల కోసం పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కౌంటర్లు, మీడియా గ్యాలరీ, పార్టీ క్యాడర్ సమన్వయం వంటి అంశాలపై అధికారులకు సూచనలిచ్చారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని కూటమి నాయకులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అమృతలూరు, చెరుకుపల్లి, ఐలవరం, చుండూరు, వేమూరు, కొల్లూరు



ప్రాంతాల నుండి ప్రత్యేక మార్గాలు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి, రేపల్లె తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, రెవెన్యూ, పోలీస్, రహదారుల భవనాలు, వ్యవసాయ, మండల పరిషత్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పరిపాలన ప్రభుత్వ లక్ష్యం : జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే పరిపాలన లక్ష్యంతో పనిచేస్తున్నందున ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తున్నదని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ



స్పష్టం చేశారు. మంగళవారం వేమూరు నియోజకవర్గంలోని భట్టి ప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 75 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా భావన వశిష్ఠ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల అధికారులు అందుబాటులో ఉంటున్నందున స్పందన లభిస్తున్నదని చెప్పారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలో దూరంగా ఉన్న మండల గ్రామాల నుండి ప్రజలు రావడంలో ఇబ్బందులను గమనించి ప్రజలకు సంబంధించిన మండల కేంద్రంలోనే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రజల నుండి అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యటించి నెల రోజులలో పరిష్కారం చూపాలని ఆమె ఆదేశించారు. ప్రభుత్వ సేవలకు సంబంధించి గ్రామ సచివాలయంలో చలానా చెల్లించి రెవెన్యూ సమస్యలకు సంబంధించిన పరిష్కారం గురించి ప్రజలు తెలుసుకునే సదుపాయం కల్పించామని ఆమె చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో మంచినీటి సమస్య ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని భావన వశిష్ఠ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌వో జమీర్ భాషా, జిల్లా లా ్యండ్ సర్వేయర్ అసిస్టెంట్ డైరెక్టర్ సాంబశివరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ నిర్మల, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎస్.వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బాపట్ల కలెక్టరేట్ ఏవో దీర్ఘకాలిక సెలవు.!

### -మహిళా అధికారి పట్ల దురుసు ప్రవర్తనే కారణం?జేసీ ఆగ్రహం,విచారణకు రంగం సిద్ధం

**బాపట్ల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనా అధికారి (ఏవో) వ్యవహారశైలి కలకలం రేపుతోంది. ఒక మహిళా అధికారి పట్ల ఆయన దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు . ఇటీవల జరిగిన రిపబ్లిక్ దినోత్సవం వేడుకలలో సంబంధించి సదరు కాంట్రాక్టర్కు సకాలంలో బిల్లులు చెల్లించకుండా కమిషన్ల కోసం వేధిస్తూ పలుమార్లు కార్యాలయాలకు చుట్టూ తిప్పుతూ వారిని ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ఏవో కార్యాలయంలో ఒక టీముని ఏర్పాటు చేసి వారిచే అధికారులకు మీపైచర్యలు తీసుకుంటున్నాం మెమో ఇవ్వబోతున్నాం ముందుగా ఏవో తో మాట్లాడుకుని రాజి చేసుకోండి అనే విధంగా ప్రవర్తించటం. ఇటువంటి అనేక ఫిర్యాదులు రావడంతో జిల్లా అధికార యంత్రాంగం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో సదరు అధికారి హఠాత్తుగా దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

**వరుస ఆరోపణలు.. ఫిర్యాదుల వెల్లువ**

బాపట్ల జిల్లా కలెక్టరేట్ ఏవోపై మొదటి నుంచి పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా తన కింద పనిచేసే సిబ్బందిని, మహిళా అధికారులను ఆయన ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇటీవల ఒక మహిళా అధికారి పట్ల ఆయన అత్యుత్సాహం ప్రదర్శించి, దురుసుగా ప్రవర్తించడంతో సదరు బాధితురాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

**జేసీ ఆగ్రహం.. తప్పనిసరి సెలవు?**

ఈ వ్యవహారంపై జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయంలో ఇలాంటి ధోరణులు సహించేది లేదని హెచ్చరించినట్లు తెలుస్తోంది. గతంలోనూ ఆయనపై పలు ఫిర్యాదులు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో, ఆయన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. తాజా ఘటనతో విచారణ మొదలయ్యే లోపే, ముందస్తు జాగ్రత్తగా ఆయన దీర్ఘకాలిక సెలవు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

**మహిళా అధికారుల పట్ల ఏవో అనుచిత ప్రవర్తన.**

ఆరోపణలు రావడంతో హుటాహుటిన సెలవుపై వెళ్లిన అధికారి. చర్యలకు ఉపక్రమిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు. కలెక్టరేట్ లాంటి అత్యున్నత కార్యాలయంలోనే మహిళా అధికారులకు రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏమిటని సిబ్బంది బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇది ఒకటైతే నిత్యం బిల్లుల చెల్లింపు విషయంలో కమిషనర్లతో వేధింపులకు గురి చేయటం మరో కారణంఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## చేనేత కార్మికుల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**భట్టి ప్రోలు(రేపల్లె), ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా నెరవేర్చాలని చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకుడు గొట్టుముక్కల బాలాజీ డిమాండ్ చేశారు. మంగళవారం భట్టి ప్రోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయం తర్వాత అతి పెద్ద పరిశ్రమగా గుర్తింపు పొందిన చేనేత పరిశ్రమను ఆధారం చేసుకున్న చేనేత కార్మికుల సంక్షేమం ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికార బాధ్యతలు చేపట్టిన అనంతరం చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కూటమి నేతలు హామీలను విస్మరించడం విచారకరమన్నారు. చేనేతపై జిఎస్టీని రద్దు చేస్తామని, చేనేతలకు వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కంటే మెరుగైన పథకాలను అమలు చేస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులను మోసం చేసిందని బాలాజీ ఆరోపించా రు. చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకుడు మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలు, కార్మికులు ఎదురొ్కంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 9వ తేదీ భట్టి ప్రోలు మండలంలోని సూరేపల్లికి వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం అందజేస్తా మని చెప్పారు. ఈ సమావేశంలో చేనేత సంఘాల



నాయకులు దీపాల సత్యనారాయణ ,బట్టు నాగమల్లేశ్వరరావు, కొడాలి రామకోటేశ్వం రావు, ఆకురాతి శ్రీనివాసరావు, కె.వీరమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యతతోనే రేపల్లె నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం : పీటా నాగమోహన్‌కృష్ణ

**రేపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ద్వారానే రేపల్లె నియోజకవర్గం అభివృద్ధి సాధ్యపడుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం 'ప్రభాతవార్త'తో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తిష్టవేసిన దుర్వ్యసనాల ప్రభావం తొలగిపోవాలంటే అక్షరాస్యతా శాతం పెరగాలని చెప్పారు. రేపల్లె నియోజకవర్గంలో కోడిపందేలు, పేకాటలు, మద్యం వంటి వ్యసనాల వలన ఆరోగ్యం, ఆర్థికపరంగా వ్యసనపరులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దుర్వ్యసనాలకు దూరమయ్యేలా వారి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వ్యసనపరులు సన్మార్గంలోకి వచ్చేందుకు సరైన ఆలోచన చేసినప్పుడే కుటుంబ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని నాగమోహన్‌కృష్ణ అభిప్రాయపడ్డారు. తీర ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరగాలన్నారు. 2019-2024 కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా నవరత్నాలు వంటి సంక్షేమ పథకాలు అమలైనందున ప్రజల జీవనం సంతృప్తికరంగా ముందుకు సాగిందని ఆయన చెప్పారు. ప్రస్తుత కూటమి పాలనను గమనిస్తున్న ప్రజలు జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అమలైన సంక్షేమ పథకాల గురించి గుర్తుకు తెచ్చుకుని చర్చించుకోవడం జరుగుతున్నదంటే జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తారనే భవిష్యత్‌కు శుభసంకేతాలని ఆయన వెల్లడించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య లేని పరిస్థితి నాడు ఉంటే నేడు ఫీజు



రీయింబర్స్‌మెంట్ బకాయిలు మంజూరుకాని పరిస్థితి నెలకొందనే ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నారని చెప్పారు. 2023-24 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ తల్లుల ఖాతాల్లోకి పడనిపరిస్థితి నెలకొందన్నారు. కొన్ని కళాశాలల్లో ముందుగానే ఫీజులు చెల్లించి రశీదులు పొందిన విద్యార్థులు ప్రభుత్వం నుండి విడుదల కావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. తల్లులైతే బ్యాంకు ఖాతాలను సరిచూసుకుని ఇంకా బకాయిలు పడలేదని ఆవేదన చెందుతున్నారని నాగమోహన్‌కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు చేసి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు చెల్లించాల్సి వచ్చిందని వడ్డీలు పెరిగిపోతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతుంటే కూటమి ప్రభుత్వం బకాయిల చెల్లింపు వ్యవహారంలో సరైన చర్యలు తీసుకోవడంలేదని ఆయన పేరొ్కన్నారు. రేపల్లె నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యమత్యంగా ముందుకు సాగేందుకు అందరినీ కలుపుకుపోతున్నామని నాగమోహన్‌కృష్ణ వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించేందుకు ప్రణాళికా బద్ధంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. రేపల్లె నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని గత ఐదేళ్ళ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి రేపల్లె నియోజకవర్గ ప్రజలకు గుర్తుకు తెస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం లభించడమే అందుకు ప్రధాన కారణమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వారసత్వాన్ని, సంక్షేమ పాలనను ప్రజలకు అందించడం యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని పీటా నాగమోహన్‌కృష్ణ వివరించారు.

## సకాలంలో కల్వర్ట్‌లు పూర్తిచేయండి : మున్సిపల్ కమీషనర్

**తెనాలి మున్సి పాలిటీ ఏప్రిల్7(ప్రభాతవార్త):** మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు మంగళవారం పట్టణం లోని 33,34,37 వార్డులలో కల్వర్టు లు, ప్రపోజ్డ్ పనులను పరిశీలించి ఇంజనీరింగ్ సిబ్బంది కి పలు సూచనలు చేశారు. బస్టాండ్ సమీపంలో గల అన్నా క్యాంటీన్ ను సందర్శించి అక్కడ ఆహార పదార్థాల నాణ్యత ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 7వ వార్డులో అపార్ట్మెంట్స్, ఇతర ప్రాంతాలలో హోం కంపోస్ట్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హోం కంపోస్ట్ వలన ప్రయోజనాలు, చేసే విధానం పై స్థానికులకు వివరించారు. కమీషనర్ వెంట అసిస్టెంట్ ఇంజనీర్ ఆంజనేయరాజు ,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, శానిటరీ సెక్రటరీలు, నగర దీపికలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా చెరుకుపల్లి పోలేరమ్మ తల్లి తిరునాళ్ళు

**చెరుకుపల్లి ,ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చెరుకుపల్లి గ్రామ దేవత పోలేరమ్మ తల్లి అమ్మవారి తిరునాళ్ల మంగళవారం భక్తులు అత్యంత వైభవంగా



జరుపుకున్నారు. గ్రామాల్లోని కొనసామాజిక వర్గాల ఆధ్వర్యంలో భారీ విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయడం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా సిడిమాను ఊరేగింపు గ్రామం పురవీధుల్లో నిర్వహించడం తో భక్తులు పవిత్రమైన పసుపు నీళ్లతో స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించుకోవడంతో చెరుకుపల్లి పురవీధులు జన సందోహంగా మారాయి. తిరునాళ్ల సందర్భంగా పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. చెరుకుపల్లి పోలీసు వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై అనిల్ కుమార్ గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ గోపాలకృష్ణ

**తెనాలి టౌన్, ఏప్రిల్7,(ప్రభాతవార్త):** గ్రామపంచాయితీ సర్పంచ్ ల పదవీకాలం.పూర్తి అవటం చేత, ప్రభుత్వ ఆదేశానుసారం, తెనాలి మండల తహసీల్దార్ కేవీ. గోపాలకృష్ణ,గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారిగా,రూరల్ మండల గ్రామాలైన నందివెలుగు, కట్టెవరం, నేలపాడు మరియు పెదరవూరు గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, ఉన్నతాధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో గ్రామాల సమగ్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం సాధించడం నా ప్రధాన లక్ష్యమని, పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలపైనే కాకుండా, గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతమైన మరియు స్థిరమైన పరిష్కారాలను అందించేందుకు కట్టుబడి ఉంటానని, అదేవిధంగా ప్రతి గ్రామం శ్రేయస్సుతో, సౌకర్యాలతో అభివృద్ధి చెందేలా నిరంతరం కృషి చేస్తానని తలియజేసారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కి, పంచాయితీ కార్యాలయాల సిబ్బంది స్వాగతం పలికారు.



## తిరునాళ్లకు భారీ విద్యుత్ ప్రభలు

**చెరుకుపల్లి,ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** చెరుకుపల్లి పోలేరమ్మ తల్లి తిరుణాల సందర్భంగా గ్రామంలో భారీ విద్యుత్ ప్రభల భక్తులు ఏర్పాటు చేశారు. ఒక్కో ప్రభ 80 నుంచి 100 అడుగుల వరకు ఏర్పాటు చేయడం విశేషం. ప్రభలకు విశేష వివిధ రకాలుగా విద్యుత్, జెండాల అలంకరణ ఆకట్టుకున్నాయి



## మురుగునీటి పారుదలకు అడ్డంకులు తొలగింపు

**తెనాలి మున్సి పాలిటీ,ఏప్రిల్7,(ప్రభాతవార్త):** మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు మంగళవారం పట్టణం లోని 23 వ వార్డు లోని కొబ్బరితోట కొత్త కాలనీ లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆ ప్రాంతంలో మురుగు నీటి పారుదలకు ఆటంకం లేకుండా పొప్కార్ట్ చేత కాలువలు శుభ్రం చేయించారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త ,పొడి చెత్త ను వేరు వేరు గా సేకరించాలని సిబ్బందికి సూచించారు. కాలువలను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయించాలని సానిటరీ సెక్రటరీని ఆదేశించారు. హోం కంపోస్ట్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బంది కి తెలియజేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్, సానిటరీ సెక్రటరీ వీరకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### -ఎంఈవో ఝాన్సీలత

కొల్లిపర,ఏప్రిల్ 7 ప్రభాతవార్త: విద్యార్థులకు మెరుగైన విద్యనందిన్నా.. విద్యార్థుల యొక్క పురోగతిని తల్లిదండ్రులకు తెలియజేయాలని ఎంఈవో ఝాన్సీలత పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ నిర్వహించి రికార్డులు.. హాజరు పట్టీలు పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు.. సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఝాన్సీలత మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు.



## బాపట్ల జిల్లా డిఎంహెచ్‌వో అధికారిని డాక్టర్ విజయమ్మకు ఘన సన్మానం

**కొల్లూరు, ఏఫ్రియల్ 7 (ప్రభాతవార్త) :** అంబేద్కర్ చారిటబుల్ ట్రస్టు (యాక్ట్)ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మను కొల్లూరులోని



పిహెచ్‌సి సెంటర్లో మంగళవారం దృశాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో అంబేద్కర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఆళ్ళమూడి ప్రభాకరరావు, కొల్లూరు ఎస్ఇన్ఫో కంప్యూటర్ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ పులివర్తి సోమయ్య, వైద్యాధికారులు డాక్టర్ పి.వెంకటసాయి, డాక్టర్ వి.కావ్యతేజ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయలక్ష్మీ, ఫార్మశీ ఆఫీసర్ జి.రాణి, రత్నప్రభ, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బ్యాంకు రుణాలను నిర్ణీత వ్యవధిలో చెల్లించాలి

### -ఏపిఎం రమాదేవి

కొల్లిపర,ఏప్రిల్ 7 ప్రభాతవార్త: బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను నిర్ణీత వ్యవధిలో చెల్లించాలని డిఆర్‌డిఏ ఏపిఎం రమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో పొదుపు



సంఘాల సభ్యులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి.. రికార్డులు పరిశీలించి.. రుణాలపై తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు పొదుపు ఎక్కువగా చేసుకుంటే అధికంగా రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. పుస్తక నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. నెల.. నెలా డ్వాక్రా మహిళలు సమావేశం ఏర్పాటు చేసుకోవటం మంచిదన్నారు. సమావేశంలో సీసీలు బుజ్జిబాబు, విజయకుమార్, ప్రమీలాదేవి, టి.మధు, ఎమ్ ఎస్ ఏ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

